# సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

గణపత్‌భాయ్ ఎం. సోలంకి

**వర్సెస్**

**జిల్లా కలెక్టర్, వడోదర మరియు ఇంకొకరు**

మార్చి **27, 1997**

**[కె.రామస్వామి మరియు జి.బి.పట్నాయక్, న్యాయమూర్తులు]**

గుజరాత్ సహకార సంఘాల చట్టము, 1961: సెక్షన్లు 74-సి మరియు 145 (2).

బోర్డు ఆఫ్ కమిటీ-అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు-అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుల పదవీకాలం-కమిటీ కాలంతో సమానంగా (కో-టెర్మినస్) ఉండదు.

బరోడా జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం-కమిటీ ఎన్నిక-అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడి పదవికి ఎన్నిక కోసం కలెక్టర్ ఏర్పాటు చేసిన తదుపరి సమావేశం-కలెక్టర్ చర్యకు సవాలు-కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలు అయినప్పటికీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఎన్నుకోబడిన అధ్యక్షుడి లేదా ఉపాధ్యక్షుడి, సందర్భానుసారంగా పదవీ కాలం ఒక సంవత్సరం మాత్రమే లేదా కొత్త అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడు, ఎవరైతే వారు తిరిగి ఎన్నుకోబడే వరకు ఉండాలి-బై-లాస్‌కు అనుగుణంగా అధ్యక్షుడు/ఉపాధ్యక్షుడిని ఎన్నుకునే సమావేశాన్ని పిలిచే అధికారం కలెక్టరుకు ఇవ్వబడినది-అందువల్ల, అతని చర్య శాసనమునకు అనుగుణంగా ఉంది.

సివిల్ అప్పీల్ న్యాయనిర్ణయ పరిధి: ప్రత్యేక అనుమతి పిటిషన్ (సివిల్) నెం. 6456/1997.

ఎల్. పి. ఎ. నెం. 473/1995 లో గుజరాత్ హైకోర్టు యొక్క 25.2.97 నాటి తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

పిటిషనర్ తరపున అనంత్ పల్లి, మహేష్ అగర్వాల్, అతుల్ శర్మ, ఇ. సి. అగర్వాలా.

కోర్టు యొక్క ఈ క్రింది ఉత్తర్వు ప్రకటించబడింది:

ఈ కేసులో ఉన్న వివాదం బోర్డు ఆఫ్ కమిటీ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడి పదవీ కాలానికి సంబంధించినది. బరోడా జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల యూనియన్ లిమిటెడ్‌కు 1982 జూన్ 24న ఎన్నికలు జరిగినవి, ఆ తర్వాత గుజరాత్ కో ఆపరేటివ్ సొసైటీస్ చట్టము సెక్షన్ 74కి సంబంధించిన వినాయింపును. 1984 జూలై 17న సవరించి, సభ్యుల పదవీ విరమణ విషయంలో రొటేషన్ నియమాన్ని నిర్దేశించింది. తదనంతరం, కమిటీకి ఎన్నికలు 1994 మే 18న జరిగాయి. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుని ఎన్నిక కోసం కలెక్టర్ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కలెక్టర్ చర్యను పేర్కొంటూ పిటిషనర్ రిట్ పిటిషన్ దాఖలు చేయగా అది కొట్టివేయబడింది. ఎల్.పి.ఎ.నెం. 473/97 ద్వారా అప్పీలు చేయగా, ఫిబ్రవరి 25, 1997 నాటి తీర్పు ద్వారా, డివిజన్ బెంచ్ దీనిని ధృవీకరించింది.

గుజరాత్ సహకార సంఘాల చట్టము సెక్షన్ 145 లోని సబ్ సెక్షన్ (2) తో పాటు సెక్షన్ 74-సి కింద, కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలు అని, అందువల్ల, ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ పదవీకాలం కమిటీ కాలపరిమితితో సమానంగా అని పిటిషనర్ వాదించారు. పర్యవసానంగా, అధ్యక్షుడిని, ఉపాధ్యక్షుడిని ఎన్నుకోడానికి సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ జారీ చేసిన నోటీసు చట్టరీత్యా అధికారం లేనిది. ఈ వాదంలో మేము ఎటువంటి బలం చూడలేదు.

సెక్షన్ 145 (2) తో చదివిన సెక్షన్ 74-సి కింద, ఎన్నికైన కమిటీ పదవీకాలం మూడు సంవత్సరాలు అన్నది నిజమే కానీ, బై-లా 40.1 ఈ విధంగా నిర్దేశిస్తుంది:

"వార్షిక సర్వసభ్య సమావేశం తరువాత డైరెక్టర్ల మండలి మొదటి సమావేశాన్ని వార్షిక సమావేశం జరిగిన ఒక నెల లోపల పిలవాలి. ఆ సమావేశానికి హాజరైన బోర్డుల సభ్యులందరూ ఆ సంవత్సరానికి దాని అధ్యక్షుడిని మరియు ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు మరియు అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు ఒక సంవత్సరం వరకు మరియు కొత్త అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడు, ఎవరైతే వారు, ఎన్నుకోబడు వరకు పదవిలో ఉంటారు."

దానిని చదవడం ద్వారా, వార్షిక సర్వసభ్య సమావేశం తరువాత, సమావేశం జరిగిన ఒక నెల లోపల బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశాన్ని, కలెక్టర్ పిలవాలి. దానిపై మండలి సభ్యులందరూ దాని సమావేశంలో హాజరయి ఆ సంవత్సరానికి దాని అధ్యక్షుడిని మరియు ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు మరియు అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు కొత్త అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడు ఎన్నుకోబడు వరకు పదవిలో ఉంటారు, అని స్పష్టంగా చూపుతుంది.

ఆ విధంగా, కమిటీ పదవీకాలం మూడు సంవత్సరాలు అయినప్పటికీ, డైరెక్టర్ల మండలి సమావేశంలో ఎన్నుకోబడిన అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడి పదవీకాలం, కొత్త అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడు, సందర్భానుసారంగా, మళ్లీ ఎన్నుకోబడే వరకు ఒక సంవత్సరం మాత్రమే ఉంటుందని స్పష్టమవుతుంది. బై-లాస్‌కు అనుగుణంగా అధ్యక్షుడు/ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవడానికి సమావేశాన్ని పిలిచే అధికారం కలెక్టరుకు ఇవ్వబడినది. అందువల్ల, అతని చర్య శాసనానికి అనుగుణంగా ఉంటుంది. ఆ విధంగా ప్రత్యేక అనుమతి పిటిషన్ కొట్టివేయబడింది.

పిటిషను కొట్టివేయబడినది.